క్లుప్తంగా

సమావేశం వాయిదా వేయాలి



సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

కందుకూరు: కొద్ది రోజులు చైర్మన్‌గా కొనసాగిన వెంకట్రామ్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 29న నిర్వహించే పీఏసీఎస్ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయాలని సంఘం డైరెక్టర్లు కోరారు. శుక్రవారం సీఈఓ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. హైకోర్టు ఉత్తర్వుల మేరకు పాత చైర్మన్ చంద్రశేఖర్ కొనసాగుతున్నారని తెలిపారు. చేపట్టనున్న సమీక్షను రద్దుచేసి, డీసీఓ ఆదేశాల అనంతరం సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు విజేందర్‌రెడ్డి, ఆనంద్, శేఖర్‌రెడ్డి, పర్వతాలు, నర్సింహ, చంద్రునాయక్, అంజమ్మ, వెంకటేశ్, యశోధ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో పీటీఎం



సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు

మీర్‌పేట: తల్లిదండ్రులు పిల్లల ఆసక్తిని గుర్తించి, నచ్చిన రంగంలో ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు సాధిస్తారని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ తెలిపారు. ఇంటర్మీడియెట్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టిక, యూనిట్ పరీక్షల్లో వచ్చిన ఫలితాల వివరాలను తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించి సలహాలు, సూచనలను అధ్యాపకులు అందించారు. కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషనరీ అందజేత



స్టేషనరీతో విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు

దిల్‌సుఖ్‌నగర్: నగరంలోని ఆరోహాస్ లైవ్ ఫౌండేషన్ అధ్యక్షుడు కిరణ్ అతడి కుమారుడు ఆరోహ్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ. 26 వేల విలువైన విద్యా సామగ్రిని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బిందు, సీఎస్ రావు, రాధా, ఉషా, హరికృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



వెండి కలశాలకు పూజ చేస్తున్న అర్చకులు

వనస్థలిపురం: సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. శుక్రవారం 108వెండి కలశాలతో అభిషేకం, మహాలక్ష్మి హోమం, పద్మావతి అమ్మవారి సన్నిధిలో విశేష కుంకుమార్చన, శ్రీవారి కల్యాణ మహోత్సవం, యాగశాలలో శ్రీసూక్త హోమం, తిరువీధి ఉత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శ్రీధర్, సంయుక్త కోశాధికారి రామలక్ష్మి, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం ఆయన పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలో డాక్టర్ వై.రవీంద్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అత్యాధునిక టెక్నాలజీతో ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆగిరెడ్డి, శైలజ, సమత, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మధుసుధన్‌గుప్తా, రాంరెడ్డి, ప్రభాకర్, జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

నిర్మించి వదిలేశారు

- అలంకార ప్రాయంగానే మహిళా షాపింగ్ కాంప్లెక్స్
- నిధుల లేమితో అసంపూర్తిగా సమావేశ మందిర నిర్మాణం
- అందుబాటులోకి తీసుకురావాలని లెనిన్‌నగర్ వాసుల వినతి



మహిళా షాపింగ్ కాంప్లెక్స్

మీర్‌పేట: నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా.. కేటాయింపునకు నోచుకోలేదు. దీంతో ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగామారింది. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్‌నగర్ రైతుబజార్‌లో పొదుపు సంఘాల మహిళల కోసం రూ.30 లక్షల నిధులు వెచ్చించి 2023 మేలో మహిళా షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించారు. ఈ కాంప్లెక్స్‌లో నిర్మించిన ఏడు షెటర్లు ఎవరికీ కేటాయించకపోవడంతో అలంకార ప్రాయంగానే మిగిలాయి. మహిళా మండలి సమావేశాల కోసం మరో అంతస్తును నిర్మించి అసంపూర్తిగా మధ్యలోనే వదిలేశారు. నిధుల లేమితోనే పనులు ముందుకు సాగడం లేదు. మహిళా మండలి సమావేశ మందిరం స్థానంలోనూ షెటర్లు నిర్మించేదుకుగాను అదనంగా రూ.15 లక్షలు అంచనా వేయగా, నిధులు విడుదల కాక ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని లెనిన్‌నగర్ వాసులు పేర్కొంటున్నారు. ముందుగా పూర్తయిన షెటర్లకు సంబంధించి టెండర్లు వేసి కేటాయించాలని ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ అధికారులు ముందుకు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. కార్పొరేషన్ అధికారులు వీలైనంత త్వరగా మహిళ షాపింగ్ కాంప్లెక్స్ షెటర్లను కేటాయించి, పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమావేశ మందిరంలో 'సిట్టింగ్'

మహిళ కాంప్లెక్స్ భవన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమావేశ మందిరం కోసం వేసిన స్లాబు మందు బాబులకు అడ్డాగా మారిందని స్థానికులు వాపోతున్నారు. రైతుబజార్‌కు ఆనుకుని ఉన్న డబ్బాలలో బెల్టుషాపులు ఉండడంతో మహిళా కాంప్లెక్స్ భవనం సిట్టింగ్‌గా మార్చుకున్నారంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలు ఇక్కడే సేవిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మహిళ షాపింగ్ కాంప్లెక్స్ బయట బహిరంగంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న ప్పటికీ ఎక్సైజ్, స్థానిక పోలీసులు నిఘా పెట్టడం లేదని లెనిన్‌నగర్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.



అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన మండలి సమావేశ మందిరం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మాజీ మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దేశం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలంటే వ్యక్తిగతంగా అందరూ సహకరించాలని మాజీ మేయర్ చిగురింత పారిజాత కోరారు. కార్పొరేషన్ పరిధి మల్లాపూర్‌లో శుక్రవారం ఆర్‌సీఐ, డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా– 2025 కార్యక్రమంలో పారిజాతతో పాటు మాజీ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఉద్యోగులు, సిబ్బంది, నాయకులు కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గతంలో కార్పొరేషన్‌కు స్వచ్ఛత అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీఐ డీఆర్‌డీఓ అధికారులు పి.అచ్యుతరామయ్య, లెఫ్టినెంట్ కల్నల్ వీకే.రాజు, బి.ప్రభాకర్, దనేంద్ర త్రిపాఠి, తిరుమల్‌రావు, సనాతన్‌కుమార్, రవీందర్, ప్రభాత్‌కుమార్, అధికారి జాన్ కృపాకర్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత కార్యక్రమంలో పారిజాత తదితరులు

పెండింగ్ పనులు పూర్తి చేయండి

మీర్‌పేట: మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌ఎన్‌డీపీ నాలాల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్‌ఎన్‌డీపీ సీఈ జ్యోతిర్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మీర్‌పేట అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండు కార్పొరేషన్లలో నాలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందులో నాయకులు శ్రీనునాయక్, భూపేష్‌గౌడ్, రమేష్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్ ఉన్నారు.



సీఈకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



హనుమంత సేవలో భక్తులు

ఘనంగా హనుమంత సేవ

మహేశ్వరం: మామిడిపల్లిలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి హనుమంత సేవ ఊరేగింపు కనుల పండువగా కొనసాగింది. హవనము, బలిహరణ అనంతరం పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవింద..గోవిందా.. శ్రీ మన్నారాయణ.. జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు ఆలయ మాఢ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కాగా ఉత్సవాలలో చివరి రోజైన శనివారం ఉదయం ఆలయ కోనేరులో చక్రతీర్థం కార్యక్రమం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కమిటీ చైర్మన్ క్లాం నరేష్ గౌడ్ తెలిపారు.

యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

మలక్‌పేట: యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అవంతి డిగ్రీ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మూసారంబాగ్ కాలేజీ విద్యార్థులు తేజ్‌శ్రీ ఫౌండేషన్ ఫర్ డిసేబుల్డ్ (హోమ్ ఫర్ ది బ్లైండ్) సంస్థను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు రూ. 20 వేల విలువైన నిత్యావసర సరుకులు, రూ.15 వేల విలువైన బ్రెయిలీ లిపి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ లోవా, కాలేజీ ఏఓ మోహన్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అందజేసిన సరుకులతో విద్యార్థులు, ప్రిన్సిపాల్ అప్పారావు

భక్తులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు

చంపాపేట: భక్తులకు ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయ ఈఓ లావణ్య పేర్కొన్నారు. ఆలయ ఆవరణలోని కేదారీనాథ్ హనుమాన్ ఆలయం దాతల సహకారంతో పూర్తయిన సందర్భంగా శుక్రవారం అర్చకులు సప్తగిరి శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయ ప్రక్షాళన అనంతరం శ్రీహనుమాన్ (మన్యుసూక్త) హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు సత్యనారాయణరెడ్డి, సంతోష్, కిరణ్, గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ అర్చకులు అంబా ప్రసాద్‌శర్మ, ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సుందరాకాండ పారాయణం

ఆలయ కళావేదికపై సాయంత్రం 5 గంటలకు జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రఖ్యాత ప్రవచనకర్త కేసీ మూర్తిచే సుందరాకాండ ప్రవచనాలను నిర్వహించనున్నట్లు ఈఓ తెలిపారు.

మహిళా ధీరత్వానికి ప్రతీక ఐలమ్మ



మహేశ్వరం: మాట్లాడుతున్న అనితారెడ్డి

- జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వివిధ పార్టీల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ.. మహిళా ధీరత్వానికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. ఆమె తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక చాకలి ఐలమ్మ అన్నారు. అనంతరం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, విగ్రహ దాత బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, రజక సంఘం మండల అధ్యక్షుడు కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్, మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర ఆలయ చైర్మన్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ యాదయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అంబయ్య యాదవ్, శివగంగ ఆలయ మాజీ చైర్మన్ నవీన్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సుదర్శన్, బాలయ్య, కృష్ణ, ప్రభాకర్, ఆదిల్, అంజయ్య, శంకర్ పాల్గొన్నారు.



మహేశ్వరం: విగ్రహావిష్కరణలో యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి



హుడాకాంప్లెక్స్: నివాళి అర్పిస్తున్న జీహెచ్‌ఎంసీ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బాలకిషన్



కందుకూరు: గూడూరులో రజక సంఘం సభ్యులు, గ్రామస్తులు



తుక్కుగూడ: రజక సంఘం ఆధ్వర్యంలో..



మహేశ్వరం: మన్సాన్‌పల్లిలో..

బతుకమ్మ ఆటలు.. దుర్గమ్మకు పూజలు

- వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

నియోజకవర్గ పరిధిలో బతుకమ్మ వేడుకలు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారిని శుక్రవారం మహాలక్ష్మిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బతుకమ్మ వేడుకల్లో మహిళా సంఘాల సభ్యులు, పలువురు మహిళా నేతలు పాల్గొని ఆడిపాడారు.

– మహేశ్వరం జోన్ బృందం



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మహాలక్ష్మీ హోమం



కందుకూరు: దుర్గామాత పూజలో..



మీర్‌పేట: అమ్మవారి పూజలో అందెల శ్రీరాములు యాదవ్ తదితరులు



మీర్‌పేట: మహిళా శక్తి భవనంలో బతుకమ్మ వేడుకలు



తుక్కుగూడ: సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు



తుక్కుగూడ: రావిర్యాల సర్దార్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



మహేశ్వరం: శివగంగ ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

నాగోలు: ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం ప్రైవేట్ టీచర్స్ విభాగం ఆధ్వర్యంలో సంపూర్ణ విద్యా సదస్సు, ఉపాధ్యాయ మహోత్సవ కార్యక్రమాన్ని కొత్తపేటలో శుక్రవారం నిర్వహించారు. వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ప్రైవేట్ టీచర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించేలా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానన్నారు. అలాగే ఉత్తమ విద్య నందించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు, ప్రైవేట్ టీచర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ కార్తి కార్తీక్, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ రామగిరి ప్రకాశ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ ముదిరాజ్, శ్రీరామ్, కోశాధికారి నాగర్జున, రాష్ట్ర సెక్రటరీ డీఎం లక్ష్మణ్, రజనీకుమార్ మహిళా నాయకురాలు అనిత రామకృష్ణ, అంబటి తులసీ, మాధవి, సుజాత పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా

సిరి ధాన్యాల్లోనే పోషకాలు



పోషణ్ అభియాన్‌లో అంగన్‌వాడీ టీచర్లతో సీడీపీఓ ఉదయ

- ఐసీడీఎస్ సీడీపీఓ ఉదయ

నందిగామ: సిరిధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని, సాధ్యమైనంత వరకు సిరిధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఉదయ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. మండల కేంద్రమైన నందిగామలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ ఉదయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, సిరిధాన్యాలు తీసుకోవాలని వివరించారు. చిన్నారులకు చిన్నప్పటినుంచే పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేయాలని చెప్పారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాటీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.